

# కాంచన గంగ

గిరిజా శంకర్

చిట్ట చివరి హేర్‌పిన్ మలుపు దగ్గర జాగ్రత్తగా జీపుని తిప్పి తేలిగ్గా ఊపిరి పీల్చాడు గోవింద రావ్. సీటులో వెనక్కివాలి బయటికి చూశాడు. ఇంకా చీకటి చిక్కగానే ఉంది. ఎడం చేతికున్న వాచి కేసి చూశాడు. అయిదుంపావు అయింది. ఇంకో అర గంటక్కానీ సూర్యోదయం కాదు. రోజూ కన్నా ఈవేళ పావుగంట ముందుగా బయలు దేరాడు.

మరో నిముషంలో టైగర్ హిల్ శిఖరం చేరుకున్నాడు రావ్. జీపు ఒక పక్కగా పార్కుచేసి ఇంజను గొంతునొక్కాడు. తల జీపు బయటపెట్టి వ్యూ పాయింట్ వైపు దృష్టి సారించాడు. అక్కడ ఎవరూ ఉన్నట్టులేరు. చలిగాలి రివ్వున వీస్తోంది. ఫ్లాస్కులోంచి కాఫీ పోసుకు తాగి సిగరెట్టు వెలిగించాడు.

నాలుగు రోజుల క్రితం భార్య రేఖతో డార్జిలింగ్‌కి వచ్చాడు రావు. రేఖకి డార్జిలింగ్ రావటం అదే మొదటిసారి. బహుశ వివాహానికి పూర్వం ఆమె కలలో కూడా, జీవితంలో డార్జిలింగ్‌కు వెళ్ళగలనని అనుకుని ఉండదు.

ఆమె వివాహం సంగతి మనసులో మెదలగానే రావు ముఖం వివర్ణమయింది. రావు ఆలోచనలు గతంవైపు పరిగెత్తినయి.

* * *

ఆరోజు సాయంత్రం. తన ఆఫీసులోని సీనియర్ గుమాస్తా శివరావు, ఇంక అరగంటలో ఆఫీసు టైము అయిపోతుండగా తన గదిలోకి వచ్చాడు. అతని ముఖంలోని సంకోచం, గాభరా, ఆదుర్దా అన్నీ తన పరిశీలనా పూర్వకమైన దృష్టికి స్పష్టంగా గోచరించాయి. శివరావు తన గుమాస్తా లందరిలోకీ సీని

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధ సినిమా వారపత్రిక

చేసుకొని మరీ పెట్టుబడి పెట్టండి.

మీరు శాన్‌క్యోనే ఎంచుకోవాలనుటకు గల
9 మంచి కారణాలు.
Sankyo

★ ఉజ్జ్వల కాంతి—పెడల్ మీద అడుగు పెట్టి పెట్టగానే ...
★ దీర్ఘకాలం మన్నిక—జీవితాంతం మన్నుతుంది.
★ అంతర్జాతీయ ఆమోదం పొంది—ప్రపంచమంతటా ఎగుమతి చేస్తున్నారు.
★ 12 ఓల్టులు అండ్ 6 ఓల్టులు రెండు బల్బులు ...
భారత దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న
12 ఓల్టుల శాన్‌క్యో డైనమో లైట్
ఉత్పత్తి చేయువారు
IJI ఇండో-జపనీస్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కలకత్తా
మార్కెట్ చేయువారు : నిగమ్ బ్రదర్స్. కలకత్తా-700 013
మా బ్రాంచీలు : బొంబాయి, ఢిల్లీ, మద్రాసు, కాన్పూర్, మరియు విజయవాడ
Orient

యురు. అంతేకాక చాలా మంచి వాడవటం వలన అతని అతనంటే గౌరవం, అభిమానం ఉన్నాయి. కాని తను తన గౌరవాభిమానాలను ఎప్పుడూ వెల్లడించలేదు. ఆలా చేయటం తన ప్రకృతికి విరుద్ధం. అందుకనే తన మామూలు అధికార స్వరంలో 'కూర్చోండి' అన్నాడు. శివరావు కూర్చోలేదు. రెండు చేతుల వేళ్ళూ పెనవేసి మొదలెట్టాడు.

"సార్. . . మరి. . మరి మన ఆఫీసులో ఒక స్టెనో చాలా అవసరం అని కొన్నాళ్ళ క్రితం మీతో మనవి చేశాను.. . ."

"మీరు ముందు కూర్చోండి."

గబుక్కున ఒక కుర్చీలో కూలబడ్డాడు శివరావు. చేతులు ఒళ్ళో పెట్టుకుని టేబుల్ మీదవున్న పేపర్ వెయిటుని చూస్తూ కూర్చున్నాడు.

"ఏమిటి సంగతి. చెప్పండి" అడిగాడు తను సిగరెట్ వెలిగిస్తూ.

"అదేనండీ, . . ఒక స్టెనోని వేసుకుందామనుకున్నాంకదా. ." నసిగాడు శివరావు.

అవును, తన పాత స్టెనో రిజైన్ చేసి వాయిదు నెలవుతున్నా ఇంకా ఎవర్నీ వేసుకోలేదు. తనకీ ఆ లోటు కనిపిస్తూనే ఉంది.

"అయితే అడ్వర్టయిజమెంటు చేయండి. కావల్సిన క్వాలిఫికేషన్సు మీకు తెలుసుగా" అన్నాడు తను.

"అదికాదండీ. . మీ కభ్యంతరం లేకపోతే. . ." ఆ తరువాత మాటలు అతని గొంతులోనే ఉండిపోయాయి.

"శివరావుగారూ! విషయమేమిటో నాన్చకుండా చెప్పండి. నేను వెళ్ళాలి"

"మీకభ్యంతరం లేకపోతే. . నా పెద్దమ్మాయి. బి. ఎ. పాసయింది. షార్టు హాండ్ కూడా ఈ మధ్యనే పాసయింది. . . మీరు నా కుటుంబ పరిస్థితులు దృష్టిలో ఉంచుకుని కొంచెం దయ తలచాలి. ." అన్నాడు, అప్రయత్నంగా చేతులు జోడిస్తూ.

"మీ అమ్మాయిని రేపొకసారి వచ్చి కలవమనండి చూద్దాం" అన్నాడు, కొద్దిగా ఆలోచించి.

శివరావుకు ఐదుగురు పిల్లలు. పెద్దవాళ్ళు ముగ్గురూ ఆడపిల్లలు, చిన్నవాళ్ళు ఇద్దరూ మగపిల్లలు—ఇంకా హైస్కూల్లోనే ఉన్నారు. ఆడపిల్లలు కాలేజీలో ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులతో అతని ఇల్లు ఎప్పుడూ నరక సదృశంగా ఉంటుందని విన్నాడు.

మర్నాడు పది గంటలకు శివరావు కూతురుతో తన గదిలోకి వచ్చి 'నా పెద్దమ్మాయి రేఖ' అంటూ పరిచయం చేశాడు.

"నమస్తే సర్" అంటూ చేతులు జోడించింది రేఖ.

"కూర్చోండి" అన్నాడు. సమాధానంగా రేఖ కూర్చుంది. శివరావు తటపటాయిస్తూ నిలబడ్డాడు.

"మీరు వెళ్ళవచ్చు" అన్నాడు. అతనికేసి తిరిగి శివరావు వెళ్ళి పోయాడు. అప్పుడు రేఖకేసి పరిశీలనగా చూశాడు. ఇరవై రెండేళ్ళు ఉంటాయి. రంగు చామన చాయకంటే కొంచెం మెరుగు. మొహం

కోలగా వున్నా చాలా అందంగా ఉంది. సామాన్యమైన చీరలో ఆకర్షణీయంగా అనిపించింది. మెడ బోడిగా ఉన్నా చెవులకు ఇమిటేషన్ గోల్డువి కాబోలు రింగులు వేలాడుతున్నాయి. ఏం అడగాలో తోచక ఆమెనే పరిశీలిస్తూ కూచున్నాడు. ఆమె కొద్దిగా తటపటాయించుకుని అతను అడగబోయే ప్రశ్నలకి ఎదురు చూస్తూ కూచుంది. కాసేపు ఎదురు చూసి 'నా సర్టిఫికేట్లు చూస్తారా' అంటూ ఒక కవరు అతని ముందుకు జరిపింది.

"అక్కర్లేదు" అన్నాడు తను. ఎందుకో ఆమెను పరీక్షించాలని పించలేదు. పైగా శివరావుకు సహాయం చెయ్యాలనిపించింది.

"రేపు వచ్చి పనిలో చేరండి" అన్నాడు.


ఆమె కాస్త ఆశ్చర్యంతో విశ్శబ్దంగా ఉండి తేరుకుని, "థాంక్యూ సర్. . థాంక్యూ వెరీమచ్" అన్నది లేచి నిలబడి.

తరువాత ఆరు నెలలు మామూలుగా గడిచాయి. రేఖ తనని తాను జాగ్రత్తగా చేసుకుపోయేది. ఆమెలో చురుకుదనం కాస్త తక్కువే అయినా తను పెద్ద లెక్క చేయలేదు. పని ఒత్తిడిలో ఆమెని సరిగా చూడనైనా చూడలేదంటే అతిశయోక్తి కాదేమో. తను ఆలోచిస్తూ చకచకా లెటర్స్ డిక్టేట్ చేస్తుండేవాడు. అనుభవం లేకపోవటం వలన ఆమె తను డిక్టేట్ చేసినంత త్వరగా నోట్ చేసుకో లేక పోయేది. ఆమె మధ్యలో ఏదైనా మళ్ళీ చెప్పమని అడిగితే కొద్దిగా విసుగు కలిగినా తొందరపడి ఏమీ అనేవాడు కాదు. కాని ఒక్కోసారి అలా విడా విడిగా ఉత్తరాలు డిక్టేట్ చెయ్యటం వలన ఆలస్యం అయేది. పని ధ్యాసలో టైము తెలి సేది కాదు. ఆమె లేచివెళ్ళి లైటు ఆన్ చేస్తే వాచి చూసుకుని "అరె పొద్దు పోయింది. ఇంక ఇంటికెళ్ళు. మిగతా పని రేపు చూద్దాం లేదే" అనేవాడు.

తనకైతే ఇంట్లో ఎదురు చూసేవా రెవరూ లేరు. పెళ్ళాం, పిల్లలూ అసలులేరు. కాని త్వరగా ఇల్లు చేరుకోకపోతే ఆమె తల్లిదండ్రులు గాభరా పడతారు. అందుకనే ఆమెని చీకటి పడేలోగా ఇంటికి పంపేవాడు.

ఆరోజు మాత్రం తన జీవితంలో ఒక దుర్ది నంగా పరిణమిస్తుంది. తను బిజినెస్ లో లీనమై పోయాడు. ఆరోజు ఎప్పటిలాగే చీకటి పడగానే "ఇంటికెళ్ళు రేఖా, ఇంక" అన్నాడు కాని ఆమె లేవ కుండానే "బయట వర్షం కురుస్తోందండి. కొద్దిగా తగ్గాక వెళతాను" అంది.

తను లేచి వెళ్ళి ఒక కిటికీ తెరిచి చూశాడు. బయట వర్షం చాలా జోరుగా కురుస్తోంది. చీకటి చిక్కబడుతూంది. చలిగాలి రివ్వున వీస్తోంది. కిటికీ మూసివేసి లైటు వేశాడు. రేఖ సోఫాలో కూర్చుని తన చేతి గోళ్ళవంక చూసు కుంటూంది. తనకెందుకో ఆమె మరీ మనోహ రంగా అనిపించింది. వెళ్ళి ఆమె పక్కన కూర్చు న్నాడు. ఆమె సామీప్యం పరవశింపజేస్తోంది. బల వంతాన మనసులోని కోరికను కంట్రోల్ చేసుకో డానికి ప్రయత్నిస్తున్నాడు. ఆమె తలెత్తి అతని మొహంలోకి చూసింది. తనకి ఆమె కళ్ళలో



తాదాత్మ్యం
చిత్రం — శివ్వేలి

భయం కనిపించలేదు. ఆమె మనసులో ఏమి ఆలో చన ఉన్నాదోకాని ఆమె పెదవు మీద మనోహర మైన చిరునవ్వు విరిసింది. ఆ నవ్వు చూశాక తన మనసును అంధకారం ఆవరించింది. యౌవనం పొంగి పొర్లుతున్న ఆమె శరీర సౌందర్యం తనలోని విజ్ఞతా జ్ఞానాన్ని హరించింది.

తను గభాల్న వంగి రేఖను కౌగిలించుకుని సోఫాలో ఒరిగిపోవటం, లైట్లు ఆరిపోవటం, ఒక్కసారే జరిగినయి. హఠాత్తుగా అనుకోకుండా జరిగిన తన దురాక్రమణని రేఖ శారీరకంగా గాని, మాటల ద్వారాకాని వెంటనే ఏమీ అయ్యేట్లు చూపలేదు. మెల్లగా నాజూగ్గా తన ఆమె అందం నా కౌగిలిలో చిక్కుకు పోయింది. ఆమె మొహం నా ముద్దులతో తడిసిపోయింది. అప్పటికి రేఖ షాక్ నుంచి తేరుకున్నట్లుంది, "ఇదేమిటి సార్. . నను గా రా! మీకాళ్ళు మొక్కుతాను వదిలి పెట్టండి. మీ జీవనా నాన్న మీమీద ఉంచిన విశ్వాసాని గుర్తు తెచ్చు కోండి. . ." అంటూ నా కౌగిలి నుంచి విడిపించు కోటానికి పెనుగులాడింది. అప్పటికే ఆమె యౌవ నాన్ని కొద్దిగా చవి చూసిన తనకు ఆమె వేడికోలు వినిపించలేదు. శివరావుగాని, రేఖకూ తనకూ మధ్య ఉన్న వయసు వ్యత్యాసంగాని, ఇంకేమీ గుర్తు రాలేదు. కొద్ది నిమిషాలకు తన కాంక్ష చల్లారింది. కాని అప్ప టికే ఆ జ్వాల తన భవిష్యత్తుని దగ్ధం చేసిందని అప్పట్లో తనకు తెలియలేదు. అందుకనే, రేఖకు తను చేసిన అన్యాయం గురించి ఆలోచిస్తూ కూర్చున్నాడు. కాసేపటికి లైట్లు వెలిగాయి. రేఖ మొహం వాడిన పువ్వులా ఉంది. ఆమె కళ్ళు ఇంకా వర్షిస్తూనే ఉన్నాయి. ఆమె చెంపలమీది కన్నీటి చారికలు ట్యూబ్ లైటు వెలుతురులో స్పష్టంగా కనిపిస్తున్నాయి.

"లేచి వెళ్ళి మొహం కడుక్కో. నిన్ను ఇంటి దగ్గర దింపుతాను" అన్నాడు. ఆమెలేచి, దుస్తులు సర్దుకుని, వాష్ బేసిన్ దగ్గర మొహం కడు క్కుంది. తన చీరకొంగుతో తుడుచుకుంది. హేండ్ బాగులోంచి పౌడర్ తీసి అద్దుకుని, బొట్టు దిద్దు కుంది. దువ్వెనతో చెదిరిన జుట్టు సరిచేసుకుంది. ఎందుకో ఆమెని చూసి తనకు ఆశ్చర్యం కలిగింది. ఆమె తనను నిందిస్తుందనీ, ఏడుస్తుందనీ, అల్లరి చేస్తుందనీ అనుకున్నాడు. కాని ఆమె చాలా నిశ్శ బ్దంగా జరిగిన సంఘటనకి అసలు ప్రాముఖ్యం ఇవ్వనట్టుగా మసలుతూంది. ఆలోచిస్తే తను ఆమెని బలవంతంగా కౌగిలి చుస్తున్నప్పుడు ఆమె ప్రతిఘటన చాలా తక్కువని పించింది. ఆమె అరవలేదు. కేకలు పెట్టి ఫ్యూన్ ని పిలవటానికి ప్రయత్నించలేదు. ఎందుకు? నలుగురికీ తెలిస్తే తన పరువు పోతుం దనా? ఆ ఆలోచన రాగానే, తన ఆలోచనలు అసహ్యమైన మలుపు తిరిగింది. ఏ ఆడపిల్లా అలాంటి సందర్భాల్లో ప్రతిఘటించదా? ఆమె అంతకుముందే ఎక్కడైనా ప్రతిఘటన చూపలేక పోయిందేమో! లేక అసలు ఆమె అంతకు ముందు చెయ్యి ఉద్యోగాలు తన చేసిన ఉన్నాదేమో!

ఆమె తలవంచుకునే లేచి చెయ్యి పట్టుకుని కారు దగ్గరకి తీసుకెళ్ళాడు. ఆమె ఇంటి దగ్గర కారాపి తలుపు తెరిచాడు. ఆమె దిగులుగాండగా ఆమె చేతిని ముద్దు పెట్టుకుని "నీ కన్యాయం చెయ్యనులే రేఖా" అన్నాడు. ఆమె పెదవుల మీద క్షణమాత్రం చిరునవ్వు తాండవించింది. ఆ చిరు నవ్వులో తనకు విజయగర్వం గోచరించింది. అలా అనిపించింది.

జరిగిన దాని గురించి ఆరోజు రాత్రి బాగా ఆలోచించాడు. తను చేసిన పనికి తనను తాను చాలా నిందించు కున్నాడు. రేఖకు తనవల్ల జరిగిన అన్యాయాన్ని ఎలా సరిదిద్దగలడు? ఏం చేస్తే ఆమె భావి జీవితం బాగుపడుతుంది? జరిగిన విషయం ఫ్యూన్ సులభంగా వూహించి ఉంటాడు. రెండు రోజుల్లో ఆఫీసులో అందరికీ తెలుస్తుంది. ఆ తరువాత వూరంతా తెలియటానికి ఒక్కరోజు చాలు. జరిగిన ఉదంతం బయటికి వస్తే ఆమెను ఎవరు పెళ్ళాడుతారు? ఆ అవమానం ఆమె ఎలా భరిస్తుంది? తను చాలా డబ్బు ఇచ్చి పరువు కాను క్కోవటంలో ఆమెకు సహాయ పడవచ్చు. తనిచ్చే డబ్బుతో రేఖ కుటుంబంతో సహా మరో చోటికి వెళ్ళి కొత్త జీవితం ప్రారంభించవచ్చు. కాని తన తప్పును డబ్బుతో కప్పి పుచ్చుకోవటం ఎందుకో నచ్చటంలేదు. తనెప్పుడూ అలా చేయలేదు. తన భార్యపోయాక తనెప్పుడూ డబ్బు సుఖాలు కొనుక్కో లేదు. అసలు సుఖాలు అనుభవించాలన్న కోరిక కూడా నిన్నటి వరకూ కలుగలేదు. పదేళ్ళ ఒంటరి జీవితాన్ని బిజినెస్ మీద ఏకాగ్రతతో నిలిపి నడిపాడు. ఉన్న ఒక్క తమ్ముడూ విదేశంలో పాతుకు పోయాడు.

రేఖను పెళ్ళి చేసుకుంటే? అవును! ఆమెని ఆమెని పెళ్ళి చేసుకుంటే తన ఒంటరి తనం దూరమవుతుంది. ఆమెకు వివాహం కాదన్న సమస్య దూరమవుతుంది. తామిద్దరి పేర్లూ అందరి నోళ్ళలో నానవు. అంతేకాక రేఖకు తన

పూర్ణమయిన న్యాయం చేకూర్చినట్లు అవుతుంది.

కాదేమో! ఆమెకూ—తనకూ వయసులో దాదాపు ఇరవై ఏళ్ళు తేడా ఉంటుంది. తను యౌవ్వనం పోగొట్టుకున్నాడు. ఒకసారి వివాహం అయి భార్య కోల్పోయిన దుర్భాగ్యుడు. ఆమె యౌవనంలోకి ఇప్పుడిప్పుడే అడుగు పెట్టింది. బహుశా ఎన్నో వూహాసౌధాలు నిర్మించుకుని ఉంటుంది. అలాంటి వయసు మళ్ళిన రెండో పెళ్ళి వాణ్ణి చేసుకోవటం న్యాయం ఎలా అవుతుంది?

కాని అంతకంటే న్యాయం చేకూర్చటం తన వల్ల కాని పని. అందుకే చివరకి ఆమె, ఆమె తండ్రి ఎలా కోరితే అలా చేయు దానికి నిర్ణయించుకున్నాడు.

మర్నాడు అనుకున్నట్టుగానే శివరావు కూతురిని వెంటబెట్టుకుని వచ్చాడు తన ఆఫీసు గదికి.

"కూర్చోండి" అన్నాడు తను. ఇద్దరూ కూర్చున్నారు.

శివరావు దీనంగా మొహం పెట్టి "సార్! మీ మీద విశ్వాసం ఉంచినందుకు మీరు నా కూతురి జీవితాన్ని సర్వనాశనం చేశారు. ఇది మీకు న్యాయమేనా?" అన్నాడు.

తను ఉద్రేకపడకుండా రేఖ వైపు చూశాడు. ఆమె తల వంచుకుని కూర్చుంది. ఆమె ముఖ కవళికలు అదుర్దాని సూచించేవిగా లేవు. తను ఆమె వైపు చూస్తూ ఆలోచిస్తున్నాడు. శివరావు తన గృహ పరిస్థితులు, పరువు ప్రతిష్ఠలు మొదలయిన వాటిని గురించి ఏకరువు పెడుతున్నాడు. అవి నా చెవుల్లో పడుతున్నా మెదడు గ్రహించటం లేదు. రేఖ ఉన్నట్టుండి తలెత్తి తనవైపు చూసింది. ఆమె కళ్ళలో అపార విశ్వాసం తొణికిసలాడుతోంది.

శివరావు అడుగుతున్నాడు: "ఇంతకీ మీరు దానికి న్యాయం చేస్తారా, చెయ్యరా?" అతని కంఠంలో కొద్దిగా తీవ్రత ధ్వనించింది.

"ఏం న్యాయం చేయాల్సుంటారు? డబ్బుగా వివాహాన్నిపించేది? ఎంత కావాలో చెప్పండి" అంటూ చెక్ బుక్ డ్రాయరులోంచి తీసి పెన్ను చేతిలోకి తీసుకున్నాడు.

నిముషంపాటు శివరావు మాట్లాడలేదు. తన కూతురి జీవితానికి వెలకడుతున్నాడో ఏమో తన మాటలు అవమానకరంగా భావించి, కోపంతో ఏం మాట్లాడాలో తెలియక వూరుకున్నాడో. తను రేఖ వైపు ఓరగా చూశాడు. ఆమె పెదాల మాటున చిరు ప్రదహాసం కనిపించింది. ఆమె మౌనంగానే ఈ సంభాషణంతా తన తండ్రికే వదిలేసింది.

శివరావు తెలివి తెచ్చుకుని కొద్దిగా గొంతు పెంచి "మిస్టర్, నా కూతురి మీద అత్యాచారం జరిపింది చాలక దానికి వెల కడతారా? ఇంత చదువుకున్న మంచివారనిపించుకునే మీరు ఇలా చేస్తారా? అదేనా మీ విద్వత్తుకు జవాబు? మా ఇంటి పరువు ప్రతిష్ఠలు ..."

"శివరావుగారూ! ముందు మీ గొంతు తగ్గించుకోండి. అందుకే మీరడిగితే వివాహం మీ అమ్మాయికి ఇష్టం. ఇంతకీ, నేను చేస్తే వివాహం మీ అమ్మాయికి తృప్తి కలుగుతుందో సూటిగా చెప్పండి" అన్నాను.

శివరావు కొంచెం తెప్పరిల్లి వూపిరి పీల్చుకున్నాడు. రేఖ ఇంకా తన చేతి గోళ్ళ వంకే చూస్తోంది.

"రేఖని పెళ్ళిచేసుకోండి" అన్నాడు శివరావు నా మొహంలోకి చూస్తూ.

"సరే, చేసుకుంటాను" అన్నాడు తను అతి సామాన్యంగా. తను అంత సులభంగా ఒప్పుకున్నందుకేమో, శివరావు నోరెళ్ళబెట్టాడు. రేఖ కూడా తలెత్తి చురుగ్గా ఒకసారి తన వంక చూసింది. తన సమాధానం విని ఆమె మొహంలో సంతోషంకాని, రిలీఫ్‌కాని కనపడలేదు. ఆమెకి ఈ పెళ్ళి ఇష్టం లేదేమో.

"మీరు ఎంత మంచివాళ్ళు సర్. దేవుళ్ళాగా, నన్ను కష్టాలపాలు చేయకుండా, నా వంశ గౌరవం, పరువు ప్రతిష్ఠలు, గంగలో కలవకుండా కాపాడారు ..." అంటూ తన చేతులు పట్టుకుని ఆనంద సాగరంలో మునిగితేలుతున్న శివరావుతో "ముందు మీ అమ్మాయి అభిప్రాయం కనుక్కోండి" అన్నాడు.

శివరావు రేఖవేపు చూసి "దాని అభిప్రాయం తెలుస్తూనే ఉంది కదండీ" అని "ఇంక వెళ్తాం సార్. ఇప్పటికే మిమ్మల్ని చాలా ఇబ్బంది పెట్టాం" అంటూ రేఖను వెంటబెట్టుకుని వెళ్ళిపోయాడు.

* * *

"మీరు సన్‌సెట్ చూడరా సార్?" ఎవరో హిందీలో అడిగారు. ఆలోచనల్లోంచి బయటపడ్డాడు! రావు అప్పటికే చీకటి బాగా పడిపోయింది. అతి సూర్యోదయం ప్రారంభం అయినట్టుందే అనుకుంటూ జీపు దిగాడు రావు. చుట్టూ చూశాడు. అప్పటికే ఆ ప్రదేశంలో చాలా జీపులు, కార్లు పార్కు చేయబడి ఉన్నాయి. చాలా మంది టూరిస్టులు ఆ ప్రదేశంలో ఉన్న 'వ్యూపాయింట్' బిల్డింగ్ మీదికి ఎక్కారు.

"ఈ రోజు వెదర్ చాలా బాగుంది సర్. సూర్యోదయం చాలా బాగా కనబడుతోంది. ఈ వారం ఇదే మొదటిసారి — ఇంత మంచి వెదర్" సిగరెట్ వెలిగిస్తూ పక్కనున్న జీపు డ్రైవరు అన్నాడు.

"అవునా ... అలాగా" అంటూ రావు బిల్డింగ్ వైపు నడిచాడు. రావు పైకెక్కేసరికి అప్పటికే అక్కడ చాలా జనం ఉన్నారు. కొందరు కెమెరాలు 'క్లిక్' మనిపిస్తున్నారు. కొందరు 'ఇంకా మంచి పొజిషన్'కోసం అటూ ఇటూ తిరుగుతున్నారు. అంటూ ఉన్‌కోట్లు, స్వెట్టర్లు ధరించి ఉన్నారు. కొందరు శాలువాలు కూడా కప్పుకున్నారు. ఒక యూరోపియను స్త్రీ తాను లక్నోడు కూడా మునికెమెరాలోకి ఎక్కిస్తున్నారు. రావు తన కెమెరా తేవటం మర్చిపోయినందుకు చాలా చింతించాడు.

తను కూడా పిట్టగోడ దగ్గరికి వెళ్ళి తూర్పు దిశగా చూశాడు. విశాలమయిన లోయ చీకటి కమ్ముకుని ఉంది. ఆ లోయలోతు అంతులేనిదిగా ఉండి పాతాళానికి సింహద్వారం మనిపిస్తోంది. దూరాన కనిపిస్తున్న ఆ లోయ అంచుల్లో చిన్న కొండల్లా కనిపిస్తున్న పర్వత శ్రేణులున్నాయి. ఆ పర్వతశ్రేణుల వెనుక కొద్ది కొద్దిగా ఎర్రదనం కనిపిస్తోంది.

రావు పరీక్షగా చూశాడు. టైగర్ హిల్‌ని ఆనుకుని బ్రహ్మాండమయిన లోయ కనిపిస్తోంది. ఆ లోయని తెల్లటి పెద్ద పెద్ద మేఘాలు చాలాభాగం కప్పివేశాయి. ఇంకా లోయని చీకటి ఆవరించి ఉంది. ఆ లోయ వెనకాల రావుకు అత్యంత ప్రియమైన కాంచనగంగ శిఖరం అతి మనోహరంగా కనిపిస్తోంది. ఆ శిఖరం పై భాగం ఆకాశంలో కనపడకుండా దాగి ఉంది. చాలాభాగం మంచుతో కప్పబడి ఉంది.

కాంచనగంగ పక్కనే ఇంకొక శిఖరం ఉన్నది. ఆ రెండూ కలిసి ఆకాశం కిందపడకుండా ఆపుతున్నాయన్న భావాన్ని కలిగిస్తున్నాయి. కాంచనగంగ శిఖరం చాలా దగ్గరగా కనిపిస్తోంది ఈ ప్రదేశం నుంచి. దాదాపు రెండు వందల కిలోమీటర్ల దూరంలో ఉందని ఎవరో అంటూంటే విన్నాడు రావు. కాంచనగంగ ఉన్న పర్వతశ్రేణి వెనకాల నుంచి కొన్ని వరుసల పర్వతాలు చాలా దూరంగా కనిపిస్తున్నాయి.

తూర్పువైపు పిట్టగోడ దగ్గర చాలా కోలాహలం వినిపించి రావు అటు చూశాడు. అదిగో సూర్యుడు. దూరాన లోయ అంచున ఉన్న పర్వతశ్రేణి వెనకాల నుంచి ఒక ఎర్రటి తేజో విలాసం మనిపించే బింబం ఉదయిస్తున్నది. ఆ సూర్య బింబం మెల్లగా పైకి వస్తుంటే పర్వతాల అంచులు ఎర్రబడుతున్నాయి. లోయలోకి కొద్ది కొద్దిగా వెలుగు ప్రసరించి లోయకూడా ఎర్రబడుతోంది. సూర్యుడు అగాధమయిన బావిలోంచి మెల్లమెల్లగా పైకి వస్తున్నట్టున్నాడు.

ఉన్నట్టుండి ఎవరిదో ఒక గొంతు "కాంచన గంగ శిఖరం చూడండి" అన్నది. రావు తల తిప్పి కాంచన గంగ శిఖరం వేపు చూశాడు. అతడు చూసిన దృశ్యం అతన్ని ఎంతో పరవశింపి పోయేలా చేసింది. తెల్లటి మంచుతో కప్పబడిన కాంచన గంగ శిఖరం ఉదయించే సూర్యుడి ఎర్రటి కిరణాలుపడి ఎరుపూ, తెలుపు మిశ్రితమయిన రంగుతో మెరిసిపోతోంది. కొన్ని క్షణాల తర్వాత రావు మళ్ళీ సూర్యబింబం వైపు దృష్టి సారించాడు. సూర్యబింబం మెల్ల మెల్లగా కాంతి పుంజుకుంటూంది. పర్వతాల వెనక

పూజకం—

చిత్రం — డి. లక్ష్మీనారాయణ



బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర
75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో!
ఉచిత వైద్య సలహాకు ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.
పేరు: ______
విలాసము: ______
______ PIN ______




కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14.
ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికింద్రాబాద్ —



లైట్ రూఫ్



ఆస్ఫాల్టు రేకులు

కోళ్ళఫారముల కొక ప్రత్యేకత
మన్నికలో పేరెన్నిక గన్నవి
విదేశ సాంకేతిక సహకారముతో తయారగుచున్నవి.
విదేశములకుగూడ ఎగుమతి చేయబడుచున్నవి.

ఉత్పత్తిదారులు:
లైట్ రూఫింగ్స్ లిమిటెడ్,
226-లాయడ్స్ రోడ్,
మద్రాసు-600 086.
ఫోన్ నెం: 810725/6/7

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
(ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రములకు)
బాలాజి & కంపెనీ
పెద్దిభొట్లవారి వీధి,
గవర్నరుపేట, విజయవాడ-2.
ఫోన్ నెం: 74979 & 72484


మంచి బయటికి వచ్చేసిన సూర్యుడు తనను అంత మంది పరీక్షగా చూస్తున్నారనేమో, మొహం ఎర్ర చేసుకుని చకచకా ఆకాశంలోకి పాకిపోవాలని చూస్తున్నాడు. లోయ బాగా ఎర్రటి వెలుగుతో నిండిపోయింది.

కాంచనగంగ వైపు చూశాడు రావు. కాంచనగంగ శిఖరం మీది మంచు ఎర్రటి సూర్య కిరణాలతో తడిసి పెద్ద కెంపులా మెరిసిపోతూంది. కాంచనగంగ పక్క శిఖరాలు కూడా ఎర్రబడి మెరుస్తున్నాయి. సూర్యుడు పైకి పాకుతున్న కొద్దీ ఆ ఎర్రదనం ముదిరి శిఖరం అంతా వ్యాపించింది. అంతలోనే ఆ ఎర్రదనం కరిగి, పచ్చటి బంగారు కిరణాలు పడి శిఖరం నారింజ రంగులో మెరిసిపోయింది. ఆ రంగు కూడా ఎక్కువసేపు నిలవలేదు. సూర్యుడు ఎర్రదనం పోగొట్టుకొని తన బంగారు కిరణాలు కాంచన గంగ మీద ప్రసరించగానే ఆరంజి రంగులో ఉన్న మంచు ఇప్పుడు మెరుగు పెట్టిన బంగారుముద్దలా రూపొందింది. కాంచన గంగ పక్కనున్న శిఖరాలు కూడా బంగారు రంగు సంతరించుకుని స్వర్ణాభరణాలతో అలంకరించుకున్న సుందరీ మణుల్లా ఠీవిగా నిలుచున్నాయి. మరి కొన్ని నిముషాలకి భాస్కరుడి కిరణాలు తీక్షణంగా ప్రసరిత మవుతున్నాయి. కాంచన గంగ ఇప్పుడు స్వర్ణాభరణాలు తీసేసిన ఐరావతంలా కనబడుతూంది. ఇప్పుడు మంచు కొండలన్నీ, తెల్లటి మంచుతో కప్పబడి, కొద్దిగా 'క్యుములో—నింబస్' మేఘాలతో నిండి ఉన్న నీలాకాశం బాక్‌గ్రౌండ్‌గా, అతి ఠీవిగా, గంభీరంగా నిలబడి ఉన్నాయి.

'టైగర్ హిల్' అనుకుని ఉన్న లోయలో తెల్లటి మేఘాలు కొద్దిగా కదలిక ప్రారంభించాయి.

తమ డ్యూటీ తెల్లారిపోయినట్టుగా మెల్లగా పైకిలేచి ఆకాశంలో పయనానికి సిద్ధమవుతున్నాయి. సూర్యోదయం అయిపోయింది. అంతవరకూ సస్పెన్స్ సినిమా క్లైమాక్స్ సీను చూస్తున్నట్టు మూగగా అద్భుతమయిన ప్రకృతి సౌందర్యాన్ని తిలకించిన జనం, ఆ దృశ్యం అయిపోగానే గలగల మాట్లాడుతూ ఒకరికొకరు తమ అభిప్రాయాలను విశదీకరిస్తున్నారు. అంతకుముందు కనిపించిన జీపు డ్రైవరు రావు పక్కకు వచ్చి "సార్! మీరు ఎవరెస్టు శిఖరం చూశారా?" అనడిగాడు.

"లేదు. ఇక్కడికి కనిపిస్తుందా?" కుతూహలంగా అడిగాడు రావు.

"ఆఁ. అదిగో చూడండి. ఆ వెనకాల దూరంగా ఉన్న పర్వతాల వరుసలో కొంచెం చిన్నదనిపించే తెల్లటి కొండ కనిపిస్తూంది, చూశారా? అదే ఎవరెస్టు. ఆ పక్కనే ఇంకొక శిఖరం ఉంది చూశారా? అదే కె. టూ. దాన్ని గాడ్విన్ ఆస్టిన్ అని కూడా అంటారు" అంటూ చేయి చాచి ఆ శిఖరాలు చూపించాడు.

"నందాదేవి కనపడదా?" అనడిగాడు రావు.

"నందాదేవి కనబడదండీ."

కాసేపు ఊరుకుని ఆ డ్రైవరు మళ్ళీ రావుతో "సార్! మీరు 'గాంగ్‌టాక్' చూశారా? చాలా బాగుంటుందండీ. దారిలో 'కాలింపాంగ్' కూడా చూడచ్చు. రోడ్డు పక్కన కొండలు, రోడ్డు వానుకుని మెలికలు తిరుగుతూ 'టీస్టా' నదీ, నదిమీద అక్కడక్కడా, చెక్కా, తాడూ ఉపయోగించి కట్టి

సస్పెన్షన్' వంతెనలాగా ... ఊహ్, చాలా అద్భుతంగా ఉంటుందండీ. మీరు సరేనంటే నా జీపులో తీసుకెళతాను. పొద్దున వెళితే రాత్రికి తిరిగి రావచ్చు. రెండు వందలా యాభై రూపాయలివ్వండి, చాలు. మీతోపాటు ఇంకెవరైనా వచ్చినా అంతే" అన్నాడు.

రావు కాసేపు ఆలోచించి అన్నాడు: "సరే, ఎల్లుండి 'హిల్‌టాప్' హోటలు 21 నంబరు గదిలో నన్ను కలుసుకో. ఎప్పుడు వెళ్ళాలో చెబుతాను."

అప్పటికే జనం అంతా కిందికి వెళ్ళారు. రావు కూడా కిందికి వెళ్ళి అక్కడ రెయిలింగ్ ఆనుకుని లోయల్లోకి చూస్తూ నించున్నాడు. చాలా మంది కాంచన గంగ బాక్‌గ్రౌండ్‌లో పెట్టుకుని ఫోటోలు తీసుకుంటున్నారు. మరో అయిదు నిముషాలకి అక్కడున్న కార్లూ, జీపులూ ఒక్కొక్కటే కొండ దిగి డార్జిలింగ్ వైపు వెళ్ళసాగినాయి. రావు తనున్న చోటు నుంచి చాలాసేపు కదల్లేదు. లోయలోకి చూస్తూ తను అంతక్రితమే అనుభవించిన మనోహర సూర్యోదయాన్ని నెమరువేసుకుంటున్నాడు. ఆ ప్రకృతి సౌందర్యాన్ని తను ఒంటరిగా అనుభవిస్తున్నాడు. డార్జిలింగుకు వచ్చే ప్రతి టూరిస్టూ భార్యతోనో, భార్యాపిల్లలతోనో, లేక మిత్రులతోనో వస్తాడు. కాని తన భార్య తనతో వచ్చినా రానట్టే లెక్క. ఇక్కడికి వచ్చి నాలుగు రోజులయింది. ప్రతిరోజూ పొద్దున తను టైగర్ హిల్‌కి వస్తాడు. మధ్యాహ్నం హోటల్లో గడిపి, సాయంత్రం మళ్ళీ షికారు వెళ్ళి వచ్చేవాడు. వూర్లోకి గానీ, వారింజ, టీ గార్డెన్స్‌కి గానీ తను బయటికి వెళ్ళినప్పుడల్లా రేఖని తనతో రమ్మని అడిగాడు. కాని ఈ నాలుగురోజుల్లో ఆమె ఒక్కసారి కూడా తనతో బయటికి రాలేదు. తను అడిగినప్పుడల్లా తన వైపు తీక్షణంగానో లేక భావనా రహితంగానో చూసి తను రాలేనని చెప్పేది.

"అది కాదు రేఖా! సూర్యోదయం చాలా అందంగా ఉంటుంది. నీవు తప్పక ఇష్టపడతావు. ప్లీజ్, ఈ రోజు నాతో రావూ?" తను కొంచెం బతిమాలే ధోరణిలో అడిగాడు.

ఆమె తనవేపు నిశితంగా చూసింది. "నాకు రావాలనిపించటం లేదు. మీరు వెళ్ళిరండి" అంది.

"నీకు చూడటం ఇష్టం లేనప్పుడు అసలు ఇక్కడికి ఎందుకు వచ్చినట్లు?" అనడిగాడు కొంచెం విసుగ్గా.

ఆమె తనవేపు చూస్తూ నిరసన ధ్వనించే స్వరంతో—

"మీరే నన్ను బలవంతంగా ఇక్కడికి తీసుకు వచ్చిన విషయం మరిచిపోతున్నారు. నే నెప్పుడూ మీతో ఎక్కడికైనా వస్తానని అనలేదు. నా కేదయినా చూడాలనిపించినప్పుడు నేనే వెళతాను" అన్నది. తను నిరుత్తరుడయినాడు. అవును. ఆమె ఎన్నడూ తనతో ఎక్కడికైనా వెళ్ళాలన్న ఉత్సాహం కనిపించలేదు. తనే, ఆమె ధోరణి మారుతుందన్న ఆశతో కొంచెం బలాత్కారంగానే ఇక్కడికి తీసుకు వచ్చాడు.

రావుకు సరళ గుర్తుకు వచ్చింది. సరళ తన మొదటి భార్య. ఆమె స్వభావం పేరుకు తగ్గట్టుగా ఉండేది. ఆమె రేఖకంటే కూడా అందంగా ఉండేది. తన ఇష్టాలే ఆమె ఇష్టాలుగా, తన సంతోషమే ఆమె సంతోషంగా ప్రవర్తించేది. ఈ నాడు ఆమె ఉంటే తన కెంత ఆనందంగా ఉండేది! ఈ టైగర్ హిల్ మీద నించి తను చూసిన మనోహర దృశ్యాలు ఆమె సాన్నిహిత్యంలో మరింత ఆనందదాయకంగా ఉండేవి. రావుకు అకస్మాత్తుగా అనిపించింది — సూర్యోదయ సమయంలో వింతరంగుల్లో మెరిసిపోయే కాంచన గంగలోనూ, సరళలోనూ కొన్ని పోలికలున్నాయని. కాంచనగంగలో ఉన్న సరళత, గాంభీర్యం, ఠీవి, ఔన్నత్యం, అన్నీ సరళలోనూ ఉన్నాయి. సరళ కూడా సూర్యోదయ సమయంలో వింత రంగుల్లో మెరిసి పోయిన కాంచన గంగలా, తన సాన్నిధ్యంలో మరింత ఆనందంతో వెలిగిపోయేది. కాని విధి ఆమెను తన నుంచి దూరం చేసింది. అంతే కాక తనకు సంతాన భాగ్యం కూడా కలుగలేదు. ఆమెకు తన హృదయంలో ఇచ్చిన స్థానం తనింకెవరికి ఇవ్వలేక పోయినాడు. అందుకే ఆమె పోయిన పదేండ్ల వరకూ తను మళ్ళీ వివాహం తలపెట్టలేదు. రేఖతో వివాహానికి కూడా ఆమెకు న్యాయం చేద్దామనే ఉద్దేశంతోనే ఒప్పుకున్నాడు. ఒక బలహీన



MCA-POP-62-Tel

ప్రోగ్రెస్ ®
బర్నర్
అంటే నాణ్యత
అన్న మాట అంటే
చిరకాలపు మన్నికే
ఇబ్బంది పెట్టకుండా
సేవ.
ప్రోగ్రెస్

భారతదేశంమొత్తం మొట్టమొదటి
బర్నర్ - ఏ కిరసనాయిల్ తో
విజయవంతంగా నాయకత్వం వహిస్తున్నది.
ఇంటర్నేషనల్ బర్నర్
మేన్యుఫేక్చరింగ్ కం.
పోస్ట్ బ్యాగ్ నం 17610 బొంబాయి 400 064
S BROTHERS/YL

మీకు బేబీ/బాబు కావాలా!

ఉచిత వివరాలకు
శ్రీ నాగార్జున మూలిక కుటీరం
3 శ్రీ సెషన్ నర, రామాలయం వీధి.
2.




పడియంలో క్షణికావేశానికి లొంగిపోయినందుకు తనకు ఇంత ఘోరమయిన శిక్ష లభిస్తుందనుకోలేదు. రావు మనసుని విషాదం ఆవరించింది. నెమ్మదిగా జీపు దగ్గరకు నడిచాడు.

రావు హోటల్లో తన గది చేరుకునేటప్పటికి ఎనిమిదయింది. రెండు గదుల మధ్య ఉన్న తలుపు తెరిచి ఉంది. రేఖ గదిలోకి తొంగి చూశాడు. ఆమె ఇంకా పక్క మీద అస్తవ్యస్తంగా పడుకుని నిద్రపోతోంది. రావు పిట్బ్రాష్, గడ్డాలు మార్చి, స్నానాదికాలు ముగించి వచ్చాడు. రేఖ అప్పటికి లేచి పక్క మీద కూర్చుని కిటికీలోంచి బయటకు చూస్తోంది. ఆ కిటికీలోంచి చూస్తే కాంచనగంగ శిఖరం స్పష్టంగా కనిపిస్తుంది. అందుకనే రావుకు ఆ హోటలు నచ్చింది.

వెయిటర్ని పిలిచి, బటర్ టోస్టు, ఆమ్లెట్, కాఫీలకు ఆర్డరిచ్చాడు. అవి వచ్చేటప్పటికి రేఖ ముఖం కడుక్కుని, అతని ఎదురుగా కూర్చుని మౌనంగా టిఫిను తిన్నది. రావు కూడా ఏమీ మాట్లాడకుండా టిఫిను కానిచ్చి పేపరు చదువుతూ ఈజీఛెయిర్లో కూచున్నాడు. అతను పేపరు చదువుతూ మళ్ళీ గతంలోకి జారిపోయాడు.

* * *

రేఖతో తన పెళ్ళి నిశ్చయం అయిన మర్నాడే ఆమె తన రాజీనామా పంపించింది. మరో నెల రోజుల్లో తమ పెండ్లి జరిగిపోయింది. తనకు ఆడంబరం ఇష్టం లేకపోయినా రేఖ నొచ్చుకుంటుందేమో అని తన ఖర్చుతోనే పెళ్ళి ఘనంగా జరిపించాడు. తన మిత్రులూ, బంధువులూ అందరూ తనను అభినందించారు. కొందరు అసూయపడ్డారు. మరి కొందరు రేఖ అదృష్టాన్ని పొగిడారు. తనుకూడా తన జీవితంలో ఆనందదాయకమైన మార్పు వచ్చిందనుకున్నాడు. మళ్ళీ తనలో సంతానం పొందవచ్చన్న ఆశ జనించింది. తన సంతోషం క్షణికం మవుతుందనీ, తన ఆశలు ఆవిరయిపోతాయనీ, అసలు ఊహించలేకపోయాడు.

పెళ్ళయిన మూణ్ణెల్ల వరకూ రేఖ తనింట్లో అడుగు పెట్టలేదు. పుట్టింటి మీది మమకారం వదులుకోవటం కష్టమని, తనే ఆమె ఇంటికి వారానికి రెండుసార్లు వెళ్ళి ఆమె అడిగినంత డబ్బు ఇచ్చి వచ్చేవాడు. రెండునెల్ల తర్వాత తనే ఆమెను బలవంతాన వెంటబెట్టుకుని ఢిల్లీ, కాశ్మీరు, జైపూరు మొదలైన ప్రదేశాలు తిరిగి వచ్చాడు కాని ఆమె ఎప్పుడూ ఎక్కువ సంతోషం వెలిబుచ్చలేదు. నిర్లిప్తంగా తన వెంట తిరిగేది. తనకు రాను రాను బాగా అసంతృప్తి కలిగేది. రేఖకు పెళ్ళి తనతో ఏమాత్రం ఇష్టంలేదనీ, తండ్రి బలవంతం మీదనో లేక మరి ఇతర కారణాల వల్లనో ఒప్పుకుందనీ తనకు స్పష్టం అయింది. కాని అప్పటికే పొరపాటు జరిగిపోయింది. అందుకే పరిస్థితులతో రాజీపడే ఉద్దేశంతో తను రేఖకు అనుకూలంగా, ఆమెకు ఏమాత్రం అసంతృప్తి కలగకుండా నడుచుకున్నాడు అయినా ఆమె తనకు మానసికంగా ఏమాత్రం దగ్గర కాలేదు. కొన్ని నెలలు గడిచేసరికి శారీరకంగా కూడా ఆమె తనకు దూరంగా ఉండటం మొదలు పెట్టింది. ఇల్లు వదిలి తనతో బయటికి, పార్టీలకూ, సినిమాలకూ, దేనికీ రావటం మానేసింది. ఎంతో బలవంతం చేస్తే ఎప్పుడయినా ఒకటీ, అరా ముఖ్యమయిన పార్టీలకు వచ్చేది.

కానీ తను లేకుండా ఒంటరిగా బాగా తిరిగేది. ఊళ్ళో ఉన్న పుట్టింటికి, షాపింగ్‌కి, స్నేహితురాండ్లకూ, తరచూ వెళ్ళి వచ్చేది. ఆమె ప్రవర్తన తనకు అర్థమవసాగింది. లోకం దృష్టిలోనే ఆమె తన భార్యగా నడుచుకుంటుంది. ఇంట్లో, నాలుగు గోడల మధ్య మాత్రం ఆమె తనను భర్తగా గుర్తించదు. ఈ విషయం అర్థమయ్యాక తన అసంతృప్తి పెరిగిపోయి, ఆమెను ఒకటి, రెండు సార్లు నిలదీసి సంజాయిషీ అడిగాడు. కానీ ఆమె తనను లక్ష్యపెట్టలేదు. తన మాటలన్నీ నిశ్శబ్దంగా విని సమాధానం ఇవ్వకుండా లేచి వెళ్ళిపోయేది. ఆమె అలా నిశ్శబ్దంగా వింటున్నప్పుడు ఆమె తనని జాలిగా చూస్తున్నట్లనిపించేది. తన అసమర్థతకి ఆమె మనసులోనే నవ్వుకుంటున్నట్లనిపించేది. అలా అనిపించగానే తనే అక్కణ్ణుంచి లేచి, విసవిసా వెళ్ళిపోయేవాడు. తన వెనకాల ఆమె పైకే నవ్వుకుంటుందనిపించి మనసు కుతకుతలాడేది. అయినా తన కోపాన్ని అదుపులో పెట్టుకున్నాడు.

మరి కొన్ని నెలలు గడిచాక తను ఆమెలో ఎలాగైనా మార్పు తేవాలని ఈ డార్జిలింగ్ ప్రోగ్రాం వేశాడు. డార్జిలింగ్ రావడానికి కూడా ఆమె మొదట్లో చాలా అభ్యంతరాలు చెప్పింది. కాని తను బలవంతం చేయటం వలన చివరికి ఒప్పుకుంది. ఐదు రోజుల క్రితం విమానంలో కలకత్తా వచ్చి, అక్కడ నుంచి రైల్లో వచ్చారు. కలకత్తాలో ఒక రోజు గడిపారు. ఆ ఒక్క రోజూ రేఖ ఎప్పటిలా ముభావంగా కాకుండా కాస్త ఆనందంగా గడిపింది. డార్జిలింగ్ రాగానే ఖరీదయిన హిల్ టాప్ హోటల్లో, ముందుగానే రిజర్వు చేసిన రెండు గదుల్లో దిగారు. డార్జిలింగ్ వచ్చినప్పటి నుంచీ రేఖ మళ్ళీ ముభావంగా ఉండటం మొదలు పెట్టింది. తను తనతో రమ్మన్నప్పుడు రాక ఒంటరిగా తిరిగి వచ్చేది. ఆమె పోకడకు తనకు ఆశ్చర్యం కలిగేది. ఆమె ప్రవర్తనలో అసలు మార్పు రాలేదు. శారీరకంగా కూడా ఆమె తనను దగ్గరకు రానివ్వలేదు. ఆమె సంయమనం తనకు ఆశ్చర్యం కలిగించేది. వయసులో ఉన్న ఆమె వివాహమయి, భర్త దగ్గర ఉంటున్నా పూర్తిగా శారీరక వాంఛలకు దూరంగా ఉండగలగటం ఆశ్చర్యకరమే. తను మరీ ముసలాడు కాడు. కురూపికూడా కాడు. అయినా ఈ ఆహ్లాదకరమయిన వాతావరణం ఆమెను తనకు సమీపంగా తేలేకపోయిందంటే, ఆమె మనోభావాలు తను అర్థం చేసుకోలేకపోతున్నాడన్న మాట. స్వల్పమయిన ప్రతిఘటనతో ఆ రోజు ఆఫీసు గదిలో తనకు లొంగిపోయిన రేఖకూ, నిర్లిప్తంగా, భావనా రహితంగా ఉండే ఈ రేఖకూ ఎంతో వ్యత్యాసం ఉంది.

వెయిటరు ఖాళీ ప్లేట్లూ, కప్పులూ తీసుకు పోవడానికి వచ్చాడు. రావు ఆలోచనల్లోంచి తేరుకుని పక్క గదిలోకి చూశాడు. రేఖ పడుకుని ఏదో పత్రిక చదువుకుంటోంది. రావు నిట్టూర్చి తను కూడా ఒక పుస్తకం తీసుకుని ఈజీచెయిర్లో కూర్చు

న్నాడు. మధ్యాహ్నం మళ్ళీ ఇద్దరూ కలిసి భోజనం చేశారు. రావు భోజనం మధ్యలో తనే సంభాషణ ప్రారంభించాడు.

"రేపు ఇక్కడి నుంచి హైదరాబాద్ వెళ్ళిపోదాం. నీ కెటూ ఈ వూరు, వాతావరణం నాతో ఉండటం ఏదీ నచ్చినట్లు లేదు' అన్నాడు కొంచెం నిష్ఠూరం ధ్వనించే స్వరంతో.

'అదేం లేదే, ఈ వూరూ, వాతావరణం బాగానే ఉన్నాయి" అన్నది రేఖ తలెత్తకుండానే.

"అయితే నాతో ఉండటమే నచ్చనట్లు వున్నది" రావు కొంచెం తీవ్రంగా అన్నాడు. ఆమె మాట్లాడలేదు.

"ఇక్కడికి వచ్చాక అయినా నీవు నా భార్యగా ప్రవర్తిస్తావనుకున్నాను. కానీ నీవు మారదలుచుకోలేనట్టుంది. ఇంకా ఇక్కడినుంచి 'గాంగ్‌టాక్' వెళ్దామనుకున్నాను కాని నీ కివేవీ అక్కర్లేనట్టుల ఉంది. నీ కేం కావాలో నా కర్థం కావటం లేదు. సరే, రేపే హైద్రాబాదు వెళ్ళి పోదాం" అన్నాడు కొంచెం కోపంగా.

ఆమె సమాధానం చెప్పలేదు. తన మాటలు విని మౌనంగా భోజనం కానిచ్చింది. రావు ఆమె ఏమన్నా అంటుందేమో, తన కోపాన్ని పోగొట్టే ప్రయత్నం చేస్తుందేమో అనుకున్నాడు. కాని ఆమె భోజనం పూర్తి కాగానే లేచి తన గదిలోకి వెళ్ళిపోయింది. రావుకు చాలా కోపం వచ్చింది. ఈ సమస్య కింక ఏదైనా సరైన పరిష్కారం వెతకాలిసిందే అనుకున్నాడు. పక్క మీద పడుకుని సీలింగ్ కేసి చూస్తూ ఆలోచించాడు. అలాగే నిద్ర లోకి జారిపోయాడు.

వెయిటరు ట్రేలో టీ, బిస్కట్లు తెచ్చిపెట్టిన చప్పుడుకి రావు మేలుకున్నాడు. చేతిగడియారం వైపు చూశాడు. నాలుగున్నర కావస్తోంది. రేఖ ఇంకా లేవలేదేమో! లేచి టేబుల్ దగ్గర కూర్చుని రెండుకప్పుల టీ తాగాడు. అప్పటికీ రేఖ రాకపోవడంతో పక్క గదిలోకి వెళ్ళి చూశాడు. రేఖ లేదు. ఆమె విడిచిన గుడ్డలు పక్క మీద కుప్పగా పడి ఉన్నాయి. రావు తన గదిలోకి వచ్చాడు. టీ ట్రే తీసుకు పోవడానికి వచ్చిన వెయిటరుతో "మేమ్‌సాహెబ్ బయటికి వెళ్ళి ఎంత సేపయింది?" అని అడిగాడు.

"అర గంట క్రితమే ఆమె టీ తీసుకుని వెళ్ళి పోయారు' అన్నాడు వాడు కొంచెం వింతగాచూస్తూ.

అలసట నీరసం ఆవరించినట్లయి, నిస్సత్తువగా కుర్చీలో కూలబడ్డాడు.

మరో అరగంట తరవాత లేచి మొహం కడుక్కుని డ్రస్ చేసుకుని బయటికి నడిచాడు. నిదానంగా 'రోప్ వే' దగ్గరకు వచ్చాడు. అక్కడి నుంచి ఏటవాలుగా ఉన్న లోయ లోకి, ఉక్కు తీగల మీద వేలాడుతూ చిన్న గది లాంటి పంజరం, నెమ్మదిగా దిగుతోంది. రావు కొంచెం అంచువరకూ వెళ్ళి నుంచుని లోయలోకి నెమ్మదిగా దిగుతున్న ఆ 'కేజ్' వైపు చూస్తున్నాడు. దూర దూరంగా ఉన్న ఎత్తయిన స్తంభాల మధ్య బరువైన ఉక్కు తీగలు వేలాడు తున్నాయి. ఆ తీగల్లో ఒకటి పంజరాన్ని నెమ్మదిగా లోయలోకి లాగుతోంది. దాదాపు ఏడెనిమిది కిలోమీటర్ల పొడవు ఉన్న ఆ 'రోప్ వే' నడు

## ఆకాశానికి తెలుసా?

భోరుమని ఏడుస్తూ ఆకాశం
తన గుండె బరువును
భూమ్మీద దింపుకుంటూంది
కానీ - ఆ కన్నీరే
ప్రాణి కోటికి జీవనమని
పాపం! ఆకాశానికి తెలుసా!
తెలిస్తే,
దాని కున్న సంతోషం
దేని కుంటుందని?

-జి. వెంకటేశ్వర్లు

స్టేజీల్లో ఉంది. టూరిస్టులను మొదటి మూడు స్టేజీల వరకే వెళ్ళనిస్తారు. లోయల్లో ఉన్న టీ గార్డెన్స్, నారింజ తోటల్లోంచి మనుషుల్ని, పండ్లు, తేయాకు మొదలయిన వస్తువుల్ని ఆ రోప్‌వే సహాయంతో త్వరగా సరఫరా చెయ్యగలుగుతారు. టీ, నారింజ తోటలతో నిండి ఉన్న ఆ అందమయిన లోయ మీదుగా అలా కిందికి దిగిపోతున్న ఆ పంజరంలో ప్రయాణం చేసి తీరాలనుకున్నాడు రావు. వెళ్ళి టికెట్ కొనుక్కుని లోయ లోంచి తిరిగి వచ్చే పెట్టె కోసం ఎదురు చూస్తూ కూచున్నాడు. కాసేపటికి లోయ లోంచి ఒక పెట్టె వచ్చింది. అందులోని జనం దిగగానే రావు, అయిదుగురు టూరిస్టులు అందులోకి ఎక్కారు. అక్కడి మనిషి ఒకడు పెట్టె తలుపు భద్రంగా మూసి తాళం వేసి తాళం చెవి బయటి హేండిల్ కి కట్టాడు. వెంటనే పెద్ద పెద్ద మోటార్లు శబ్దం చేస్తూ పంజరాన్ని మెల్లగా లోయలోకి దింపుతున్నాయి.

రావు ఉత్సాహంగా అద్దాల కిటికీ లోంచి బయటికి చూడసాగాడు. పైన ఉన్న రోప్ వే స్టేషన్ దూరమవుతోంది. రావు కూర్చున్న కాబిన్ లోయలోకి దిగుతున్నది. కింద టీ గార్డెన్లు కొన్ని చోట్ల మామూలుగానూ, మరికొన్ని చోట్ల తివాసీల్లాగానూ కనపడుతున్నాయి. వాటి మధ్య కాలిబాటలు తివాసి మీద డిజైన్లలా కనిపిస్తున్నాయి.

ఆ కాలిబాటల ద్వారా ఆ రోజు పని ముగించిన కూలీ స్త్రీలు వీపుకు ఖాళీ గంపలు కట్టుకుని తమ ఇండ్లకు వెళుతున్నారు. కాబిన్ కొంచెం కిందుగా వెళ్ళినప్పుడు, పైకి చూసి కొందరు చేతు లూపారు. కాసేపటికి కాబిన్ లోయ మధ్యభాగానికి చాలా ఎత్తుగా వెళుతోంది. కిందికి చూస్తే మనుషులు చాలా చిన్న సైజులో కనపడుతున్నారు. రావుకు కొంచెం భయం కలిగింది.

'ఇప్పుడు ఈ కాబిన్ తీగ మీదినుంచి వూడి కింద పడితే? తన ఎముకలుకూడా దొరకవు. కరెంటు పోతే? ఇంత ఎత్తులో వేళాడుతూ ఇక్కడే, ఈ పెట్టెలో బంధితుడు అయి గడపాల్సి వస్తుంది. అబ్బ. ఆ వూహే ఒళ్ళు జలదరింప జేసింది రావుకు. కిటికీ లోంచి అస్తమిస్తున్న సూర్యుడి ఎర్రటి కిరణాలు కాబిన్ మీద పడి కాబిన్ ఎర్ర కాంతితో నిండి పోయింది. దూరాన కొండలు—మేఘాలలో దాగిన శిఖరాలతో తల కొట్టేసిన సైనికుల మొండేల లాగా ఉన్నాయి. సూర్యాస్తమయంలో వింత రంగులు సంతరించుకున్న ఆ కొండల్నీ, లోయల్నీ వూపిరి బిగపట్టి చూస్తున్నాడు రావు.

కొద్ది సేపటికి కాబిన్ మొదటి స్టేజి చేరుకుంది. అక్కడి ఆపరేటరు వచ్చి తలుపు తెరిచాడు. అంతలో అక్కడికి రెండవ స్టేజి నుంచి కాబిన్ వచ్చింది. అందులో నుంచి దిగిన జనం రావు దిగిన కాబిన్ ఎక్కారు. రావు రెండవ స్టేజి నుంచి వచ్చిన కాబిన్ ఎక్కాడు. కాసేపటికి అది నిదానంగా లోయలోకి దిగసాగింది. కొంచెం దూరం దిగాక, రావుకు దూరాన కొండల మధ్య పారుతున్న ఒక నది కనిపించింది. ఆ నదిలోని నీరు కొంచెం ఎర్రగా, కొంచెం బంగారు రంగులోనూ మెరిసి పోతున్నాయి. రెండవ స్టేషన్ నుంచి మళ్ళీ ఇంకో కాబిన్‌లో మూడవ స్టేషన్ చేరుకున్నారు. అప్పటికి మెల్ల మెల్లగా చీకటి కమ్ముకుంటోంది. చలికూడా ఎక్కువ అవుతోంది. కాబిన్ దిగిన రావు అక్కడే ఉన్న చిన్న పూల తోట వైపు వెళ్ళాడు. చుట్టూ పరిశీలించి చూస్తున్నాడు. అతని వెనకాలగా కొద్ది దూరంలో ఎవరో తెలుగులో మాట్లాడుకుంటూ కిలకిలా నవ్వుకుంటూ వెళ్ళటంతో కుతూహలంగా తల తిప్పి చూసిన రావు స్తంభించి పోయాడు. ఆ వెళుతున్నది రేఖ. రేఖ పక్కన ఒక యువకు డున్నాడు. రేఖ చాలా అలంకరించుకుని ఉంది. ఆమె భుజాల చుట్టూ తను కలకత్తాలో కొనిచ్చిన కాశ్మీరు శాలువా కప్పుకుని ఉంది. ఆ యువకుడికి ఇరవై ఎనిమిది—ముప్పయి ఏళ్ళుంటాయి. పెద్ద విలువ గల దుస్తులు కాకపోయినా, నీట్‌గా డ్రస్ చేసుకుని, చాలా ట్రిమ్‌గా, ఆకర్షణీయంగా కనిపిస్తున్నాడు. అతడు రేఖ నడుము చుట్టూ చెయి వేసి ఆమెను రావు దిగిన కాబిన్ వైపు తీసుకెళ్ళాడు. ఆ యువకుణ్ణి ఎక్కడో చూసినట్టనిపించింది రావుకు.

ఆశ్చర్యం నుంచి తేరుకున్నాక రావు నిలబడలేక పచ్చికలో కూలబడ్డాడు. అతని మనసుని శూన్యం ఆవరించింది. ఒక తీవ్రమైన పోరాటంలో ఓడి పోయినట్టు ఫీలయ్యాడు. మరి కాసేపటికి అతడికి మనసులో, ఓడిపోయినా పోరాటం ముగిసింది కదా అన్న సంతృప్తి కలిగింది. తను జీవితంలో ఘోరంగా మోసపోయాడన్న నిజం అతన్ని కదిలించి వేసింది. తన జీవిత నాటకంలో ఇంకొక అంకం ముగింపు కొచ్చింది అనుకున్నాడు. అంతలో ఒక ఖాళీ కాబిన్ వచ్చి ఆగింది. అదే చివరి ట్రిప్ పైకి. రావు వెళ్ళి కాబిన్‌లో కూర్చున్నాడు. కాబిన్ చిక్కటి చీకట్లు చీల్చుకుంటూ లోయలోంచి పైకి వెళుతూన్నది. లోయ అంతా చీకటితో నిండి ఉంది. లోయలో

టీ గార్డెన్ల మీద పలచటి పొగ మంచు వ్యాపిస్తోంది. చుట్టూ ఉన్న కొండల మీద అక్కడక్కడ దీపాలు మినుకు మినుకు మంటున్నాయి. దగ్గరగా ఉన్న కొండల మీద తెల్లటి పలచటి మంచు తెరలోంచి దీపాలు మసక మసకగా మిణుక్కుమంటున్నాయి. పెద్ద పెద్ద రాళ్ళలో దాగి ఉన్న వజ్రాల్లాగా రావుకు ఆ లోయని ఆవరించి ఉన్న అంధకారం మానవుల అజ్ఞానానికి ప్రతీక అనిపించింది. చుట్టూ ఉన్న ఉన్నత పర్వత పంక్తులు మానవుల అజ్ఞానానికి వారిని జాలిగా చూస్తున్నట్టున్నాయి. వాటిని కప్పి ఉన్న తెల్లటి మంచు స్వచ్ఛతకు, పరిపూర్ణమయిన ఆత్మజ్ఞానానికి ప్రతీక అనుకున్నాడు. తనను ఈ కాటిన్ అజ్ఞానాంధకారంలోంచి ఔన్నత్యం వైపు జ్ఞాన జ్యోతి వైపు తీసుకెళ్తున్నందుకు సంతోషించాడు. హోటల్లో తన గదిలో చేరుకునే సరికి రావు మనసు వేదాంతంతో కూడిన నిర్లిప్తతతో నిండి పోయింది.

అప్పటికే రేఖ వచ్చినట్టుంది. ఆమె గదిలో లైటు వెలుగుతూంది. రావు లక్ష్యపెట్టలేదు. డ్రెస్ మార్చుకున్నాడు. అసలికి భోజనం చెయ్యాలనిపించ లేదు. అలాగే పక్కమీద వాలిపోయాడు.

మర్నాడు పొద్దున్నే చాలా త్వరగా నిద్రలేచాడు. కాలకృత్యాలు ముగించుకుని టీ, బ్రేక్‌ఫాస్ట్ తెప్పించుకున్నాడు. తరవాత హోటలు కుర్రాడితో రంజిత్ సింగ్ ( జీపు డ్రైవరు )కి కబురు పంపించాడు. ఆ తరవాత టేబుల్ దగ్గర కూర్చుని రేఖకు ఒక చిన్న ఉత్తరం రాశాడు.

''రేఖా!

ఇకముందెప్పుడూ నీవు నన్ను చూడవు. నువ్వు ఈ రోజే సాయంత్రంలోపల బయలుదేరి ఇంటికి వెళ్ళు. నేను తగిన అరేంజిమెంట్లు చేసి ఉంచాను. గదిలో వెతికితే నీకు ప్రయాణానికి కావలసిన టిక్కెట్లు, డబ్బు కనిపిస్తాయి. నేను ఈ వూరు వదిలి వెళ్తున్నాను. నే నెక్కడికి వెళ్తున్నానో తెలుసుకోవాలన్న కుతూహలం నీ కుండదని తెలిసే నేను రాయటం లేదు. నీ విషయం ఏం చెయ్యాలో ఇంకా నిర్ణయించుకోలేదు. నిర్ణయించాక నీకు తెలియ బరుస్తాను.

—రావు.''

ఉత్తరం చేతిలో పెట్టుకుని తన సూట్‌కేస్‌తో కిందికి వచ్చాడు. రేఖ ఇంకా నిద్ర లేవలేదు. కింద, హోటల్ కౌంటర్‌లో బిల్ చెల్లించి, ఉత్తరం కౌంటర్‌లో ఇచ్చి రేఖ కిమ్మన్నాడు. ఆమె సాయంత్రం వరకూ ఉంటుందనీ, తగిన సహాయం చెయ్యమనీ చెప్పాడు. బయట రంజిత్ జీపుతో ఎదురుచూస్తున్నాడు.

నాలుగు రోజులు గాంగ్‌టాక్‌లో గడిపి రావు డార్జిలింగ్‌కి తిరిగి వచ్చాడు. హోటల్ 'హిల్‌టాప్'లోనే దిగాడు. కౌంటరులో రేఖ గురించి ఎంక్వైరీ చేసి, ఆమె నాలుగు రోజుల క్రితమే వెళ్ళిపోయిందని తెలుసుకుని నిట్టూర్చాడు. మరి కొన్నాళ్ళకు రావు రేఖకు ఈ విధంగా ఉత్తరం వ్రాశాడు.

''రేఖా,

**నీకు ఇదే బహుశా ఆఖరి ఉత్తరం. ఈనాటి** నీవు, నే నెందుకు నిన్ను వదిలి వెళ్ళానో అర్థం చేసుకుని ఉంటావని నాకు తెలుసు. ఎందుకంటే నీవు చాలా తెలివిగల దానివి. అందుకనే నన్ను మోసం చెయ్యగలిగావు. కాని అదృష్టవశాత్తూ, నేను త్వరగానే తెలిసి తెప్పుకున్నాను.

బహుశా ఇంక జీవితంలో మనం ఎప్పుడూ కలుసుకోము. మనం కలుసుకోకుండా ఉండేందుకు నేను నా శాయశక్తులా ప్రయత్నిస్తాను. నేను ఎక్కడికి వెళతాను, ఏం చేస్తాను అన్న విషయాలు ఇక్కడ రాయ దలుచుకోలేదు. నీ కెటూ తెలుసుకోవాలన్న ఆసక్తి ఉండదనే నా నమ్మకం. ఎందుకంటే నీ వెప్పుడూ నాయందు ఏమాత్రం ఆసక్తి చూపించ లేదు. నా వ్యక్తిత్వంలో ఏ అంశమూ నిన్ను ఆకర్షించ లేకపోయింది. నాయందు నీకు మన పెళ్ళికి ముందు కాని, తర్వాత కాని, ఈషణ్మాత్రమయినా ప్రేమానురాగాలుకాని, కనీసం గౌరవాభిమానాలుగాని కలుగ లేదు.

అయినా నీవే నా జీవితంలోకి ప్రవేశించావు. కావాలనే నా చేత ఆ రోజు తప్పు చేయించావు. (ఈ నా ఆలోచన నిజం కాక పోవచ్చు కాని ఆలోచిస్తే నా కిప్పుడు అలా అనిపిస్తుంది.) ఆ రోజు నీవు ఇంకొంచెం ప్రతిఘటన చూపించినా, నీ ఆత్మ రక్షణకి తీవ్రంగా ప్రయత్నించినా, నేను సుఖపడి ఉండేవాణ్ణి. నేనంటే ఏమాత్రమూ ఇష్టం లేకున్నా నాతో పెళ్ళికి ఒప్పుకున్నావు. ఆ తరవాత నా ఇంట్లో నాతో ఉన్నావు. ఇదంతా ఎందుకు చేశావో ఇన్నాళ్ళ తర్వాత నేను గ్రహించగలిగాను.

నీకు మొదటి నుంచీ నా డబ్బు, ఆస్తి, అంతస్తుల మీద మోజు. నీ కుటుంబం యొక్క ఆర్థిక సమస్యలనూ, డబ్బుతో కొనుక్కో గలిగే సరదాల పట్ల నీ మోజు, ఈ రెండు అవసరాలనూ తీర్చే మార్గం నీకు నాలో కనిపించింది. బలహీన క్షణంలో నే చేసిన తప్పు ఆసరా చేసుకుని, నీ స్వార్థం కోసం నా జీవితం నాశనం చేశావు. నన్ను పెళ్ళిచేసుకుని, సంఘంలో నా భార్య అనిపించుకుని కూడా, నాకు శారీరక సుఖం కాని, మానసికమైన ఆనందం కాని ఇవ్వలేదు. నా డబ్బు వాడుకున్నావు కాని నన్ను నీ మొగుడిగా ప్రేమించలేదు.. గౌరవించలేదు. అంతేకాదు, నీ తిరస్కార పూరితమైన ప్రవర్తనతో, నిర్లిప్తతతో నా మనసును ఎంతెంతో క్షోభింప చేశావు. నా వంటి వయసు మళ్ళిన రెండో పెళ్ళి వాణ్ణి కట్టుకోవలసి వచ్చినందుకు చింతించావు. నీ 'సెల్ఫ్ పిటీ'ని నా మీది ద్వేషంగా మార్చుకున్నావు. కానీ, జరిగిందేదో మరిచిపోదాం. ఇంక ఎవరి జీవితాలు వాళ్ళు జీవిద్దాం.

నీ దగ్గర ఎన్నడూ నేను నా మొదటి భార్య సరళ విషయం ప్రస్తావించలేదు — నీ మనసులో ఈర్ష్య రగిల్చి నిన్ను బాధపెట్టడం ఇష్టంలేక. కాని నీకు నా యందు ప్రేమ లేదని తెలుసుకున్నాక ఇంక వెనుకాడటం లేదు. ఎందుకంటే ప్రేమలేని చోట ఈర్ష్యకి తావులేదు. సరళతో నా వివాహం జరిగి నప్పుడు ఇప్పుడున్న దాంట్లో నాల్గోవంతు ఆస్తి పాస్తులు కూడా ఆ నాడు నాకు లేవు. నా బిజినెస్ ప్రారంభ దశలో ఉంది. అయినా ఆమె నాకు అంతు లేని ప్రేమానురాగాలు అందించి నా జీవితం స్వర్గ తుల్యం చేసింది. అందుకనే ఆమె పోయిన పదేళ్ళ వరకూ నేను మళ్ళీ వివాహం ఆడలేదు.

రేఖా! కొందరు తమలోని ఔన్నత్యంతో హిమా లయ శిఖరాలలా అగుపిస్తారు. వారిలోని ఉదాత్త గుణాలు వారికి ఆ ఔన్నత్యాన్ని ఆపాదిస్తాయి. ఆ ఔన్నత్యం వారిలో ఒక రకమయిన అలౌకిక సౌందర్యాకర్షణను కలిగిస్తుంది. అందుకనే వారు అందరికీ ఆనందం కలిగిస్తారు. స్వార్థరహితంగా ఎదుటి వారి జీవితాలను ఆనందమయం చేస్తారు. సరళ అలాంటి ఔన్నత్యం కలది. అందుకే 'కాంచన గంగ' శిఖరాన్ని చూసినప్పుడల్లా నాకు సరళ గుర్తుకు వస్తుంది. వారిలో చాలా సామ్యాలు కనిపిస్తాయి.

కాని నీవు నా జీవితాన్ని ఆనందమయం చేయక పోగా దుఃఖమయం చేశావు. నాకు జీవితమంటే విరక్తి కలిగించావు. పోనీలే, జరిగిందేదో జరిగింది. ఈ విడిపోయే సమయంలో నిన్ను నా ఆరోపణలతో బాధ పెట్టను. కాని రేఖా! దేనికోసమయితే నీవు నా జీవితంతో నీ జీవితాన్ని ముడిపెట్టావో, ఆ డబ్బు నీకు దక్కదు. అయినా నా భార్యవి కనుక, ఇంకా నీయందు ప్రేమాభిమానాలు పూర్తిగా చావలేదు గనుక, నీకు నీ జీవితాంతం ఏటా ఆరు వేల రూపాయలు అందే ఏర్పాటు చేస్తున్నాను. నా ఆస్తిలో, నీకు ఇంకేమీ దక్కదు. నా లాయరుతో అన్ని విషయాలూ మాట్లాడి తగిన అరేంజి మెంటు చేశాను

ఇంక నా విషయం నాకు ప్రస్తుతం జీవితం అంటే రక్తి లేదు ఈ హిమాలయాలు నా మనసుకు చాలా నచ్చినాయి అందుకని ఇక్కడే, ఈ ప్రాంతాల్లోనే ఉండిపోతాను 'శాంగ్రీ—లా' వంటి దుఃఖ రహితమూ, స్వార్థ రహితమూ అయిన భూలోక స్వర్గంకోసం ఈ ప్రాంతాలలో అన్వేషిస్తాను

ఇదే నీకు నా చివరి వీడ్కోలు నీ భావి జీవితం ఆనందమయం కావాలని ఆశిస్తూ —

—జి. రావ్'' *

## క్షణికం

మనిషి జీవితం ఒక నీటి
బుడగ
అస్థిరాలు ఆస్తి అంతస్తులు!
ఎప్పుడు ఊపిరి ఊడుతుందో
ఎప్పుడు బుడగ పగులుతుందో
అంతా జరిగేది -
ఒక్క క్షణం లోనే కదా మరి!!

-ఉన్నంరెడ్డి వెంకటరెడ్డి